క్లుప్తంగా

వైభవంగా విగ్రహాల ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోట గ్రామ శివార్లలో ఉన్న పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా విగ్రహాల ప్రతిష్ట జరిగింది. దాతల సహకారంతో ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. వేదపండితులు రాచకొండ పార్థసారథిశర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చివరి రోజు మహాగణపతి, పార్వతి, పరమేశ్వర, నంది, ధ్వజస్తంభ ప్రతిష్ట చేశారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరై స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట



ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలో జీర్ణోద్ధరణ గావించిన భద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం భక్తిశ్రద్ధలతో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించారు. గుళ్లదూర్తితోపాటు కోవెలకుంట్ల, అల్లూరు, హరివరం, పొట్టిపాడు, భీమునిపాడు, నర్సిపల్లెతదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

అయ్యప్పస్వామి జయంతి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

కోవెలకుంట్ల: స్థానిక గాంధీనగర్‌లో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితుడు చాణిక్య, ఆలయ ధర్మకర్త విశ్వనాథం, గురుస్వాములు మురళీకృష్ణ, నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ, ప్రధాన కలశ స్థాపన, అష్టాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీసేవ వైభవంగా కొనసాగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

బేతంచెర్ల: నంద్యాల రహదారిలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో పాల్గుణ మాస పౌర్ణమి సోమ వారం పురస్కరించుకుని అయ్యప్పస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలోని వినాయక, సుబ్రమణ్యేశ్వర, అయ్యప్పస్వామి, మాలికా పురోత్తమ్మకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బ్రెడ్డు, పండ్ల పంపిణీ



పేషెంట్‌కు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేస్తున్న ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్: కమలాపురం దర్గా గఫారియా హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రీ రహమతులై జన్మదినం సందర్భంగా సోమవారం దర్గా ఏ గఫారియా శిష్య బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పేషెంట్స్, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు ఓబులరెడ్డి బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, అత్తార్‌అఖిల్, పారగాన్ వహాబ్, పాంషా, ఖాజా, మొహిద్దీన్, రబ్బాని, ఖాజామొహిద్దిన్, బజాజ్ షోరూం ఖాజా, కూరగాయాల వ్యాపారి ఖలీల్ పాల్గొన్నారు.

వచ్చేనెల 1న రాతిదూలం లాగుడు పోటీలు

కోవెలకుంట్ల: మండలంలోని లింగాల గ్రామంలో వెలసిన గణపతి సహిత సోమేశ్వర, లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాల ప్రతిష్ట మండల పూజ మహోత్సవాన్ని పురస్కరించుకుని నెల 1న రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ నాలుగు పండ్ల విభాగంలో రాతిదూలం లాగుడు పోటీలు ఉంటాయన్నారు. విజేతల యజమానులకు ప్రథమ బహుమతిగా రూ.40 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తర్వాతి వరుస బహుమతులుగా రూ.20 వేలు, రూ.10వేలు, రూ.5 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. 8897576662 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.



సునార్ ఆసిఫ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఓబులరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఏపీఐడీసీ చైర్‌పర్సన్‌గిరిజ, ఎమ్మెల్యే కాటసాని కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతమ్మతదితరులు

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. సోమవారం ఎమ్మెల్యే తన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాలలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలన్నారు. అలాగే మే 23న జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఓటరు పాల్గొనేలా పార్టీ శ్రేణులు అవగాహన కల్పించాలన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. పార్టీ విజయానికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే సోదరులు ప్రసాదరెడ్డి, తిరుపాల్ రెడ్డి, కుమారుడు ఓబులరెడ్డి, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డితో పాటు బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె: మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన 25 టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన దివాకర్, లోకేష్, ఉదయ్ గంగాధర్, కార్తీక్, కుక్కలయ్య, దస్తగిరి, మధు, రెవనూరు, హుస్సేనయ్య, చంద్ర, శ్రీనివాసులు, గజ్జ మద్దిలేటి, పి మధు, తలారి కుమార్, వడ్డె కరెన్న, తలారి కిశోర్, మద్దిలేటి, చిన్న మద్దిలేటి, పెద్దమద్దిలేటి, సుదర్శన్ నాగార్జునులు టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొప్పెర్ల వెంకటరమణ పాల్గొన్నారు.

● బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు సునార్ ఆసిఫ్ సోమవారం ఎమ్మెల్యే తనయుడు ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈయనకు ఓబులరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునార్ ఆసిఫ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విధానాలు నచ్చక వైఎస్సార్‌సీపీలో చేరుతున్నానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌పీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్‌జాహెద్‌హుస్సేన్, ఖాజామోహిద్దీన్ పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

కోవెలకుంట్ల: సువర్ణ పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతమ్మ, సోదరి శివలక్ష్మమ్మ కోరారు. సోమ వారం సాయంత్రం పట్టణంలోని శ్రీరాంనగర్, పూసలవీధి, ఎల్‌ఎం కాంపౌండ్‌లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, బనగానపల్లె ఎంపీటీసీ శ్రీవాణి, మాజీ ఎంపీటీసీ కుమారితో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్‌ఎం కాంపౌండ్‌కు చెందిన సురేష్, శేషు, నాగరాజు, ప్రేమ్, పవన్, శ్రీను, సుశీల, జయమ్మ, నాగేంద్ర, మణి, జ్యోతి, శారదమ్మ, సునీత, బాలలక్ష్మమ్మ, మరో ఆరు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, గడ్డం వరప్రసాద రెడ్డి, సప్తగిరి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



వ్రతంలో పాల్గొన్న మహిళలు

బేతంచెర్ల: పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అర్చకులు పవన్‌కుమార్‌శర్మ వేద మంత్రాలు చదువుతుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో వ్రతం పూర్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కందగడ్డల మోహన్ రావు, జనార్దన్, కొప్పురపు శేషామోహన్, బచ్చు సుబ్ర మణ్యం, మద్దిలేటి స్వామి, రాజేంద్ర, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోలీస్ కవాతు



మండ్లవానిపల్లెలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బేతంచెర్ల: మండలంలోని యంబాయి, మండ్లవానిపల్లె, రుద్రవరం గ్రామాల్లో సీఐ ప్రియతం రెడ్డి, ఎస్‌ఐ శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. సీఐ మాట్లాడుతూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి

● మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



పార్టీలో చేరిన సోమేష్ యాదవ్ సోదరులతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్: ప్రజల ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపడాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. డోన్ సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు, నూర్‌బాషా సంఘం అధ్యక్షులు క్వాలిటీ బాషా కుటుంబాన్ని మంత్రి బుగ్గన సోమవారం కలిసి మద్దతు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని తమరు చేసినంత అభివృద్ధి ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని క్వాలిటీ బాషా ప్రశంసించారు. వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి బుగ్గనకు క్వాలిటీ బాషా కుటుంబ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. సమావేశంలో క్వాలిటీ బాషా సోదరులు రెహమాన్, అన్ను బాషా, కుమారులు క్వాలిటీ అబ్దుల్లా, ఉస్మాన్, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, నాయకులు నాగభూషణంరెడ్డి, పోస్టు ప్రసాద్, ఎద్దుపెంట క్రిష్టారెడ్డి, మల్యాల శ్రీనివాసరెడ్డి, మల్లికార్జునరెడ్డి, విశ్వనాథరెడ్డి, రైల్వే నాయుడు, టెలిఫోన్ కరీముల్లా ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు

సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు సోమేష్‌యాదవ్‌తో పాటు ఆయన సోదరులు సోమవారం టీడీపీని వీడి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు సోమేష్ యాదవ్ సోదరులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సోమేష్ యాదవ్‌తో పాటు ఆయన సోదరులు శేఖర్ యాదవ్, నాగరాజు, వర్క్‌షాప్ చెన్నయ్య, రఫి, జగదుర్తి మోహన్‌రెడ్డి, కొత్రాయి సుంకన్న, అలీ తదితరులు ఉన్నారు.

మేము సైతం బ్రోచర్ల విష్కరణ

డోన్: ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు మేము సైతం పేరుతో ప్రవాసాంధ్రులు శరత్ ఎత్తేపు, తిరుమల్‌రెడ్డి ఆన్‌లైన్ పోటీలు ఏర్పాటుచేశారు. పోటీల బ్రోచర్లను ఏపీఎన్‌ఆర్‌టీఎస్ చైర్మన్ మేడపాక వెంకట్ సోమవారం మంత్రి బుగ్గన చేతులమీదుగా ఆవిష్కరించారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపిన సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక, మౌలిక రంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకే పోటీలను నిర్వహిస్తున్నామని మేడపాక వెంకట్ తెలిపారు. లబ్ధిదారులు అభిప్రాయాన్ని వీడియో తీసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే బెస్ట్ వీడియోకు పారితోషికం ఇస్తామన్నారు. మొదటి బహుమతి కింద రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు, జిల్లాస్థాయిలో రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున బహుమతులను అందజేస్తామన్నారు. వీడియోలను 9182729310 వాట్సాప్ చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, ఎద్దుల గజేంద్రనాథ్‌రెడ్డి, ఎద్దుపెంట క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన



మంత్రికి మద్దతు తెలుపుతున్న క్వాలిటీ బాషా కుటుంబ సభ్యులు

వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి

● మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



నెహ్రూ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీకే మరోసారి పట్టం కట్టాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్ కోరారు. నెహ్రూ నగర్‌లో కౌన్సిలర్లు మిట్టా శైలజ, వెంకట్రాముడు, మల్లికార్జునరెడ్డి, ఆర్ట్ రమణ, రైల్వే నాగేంద్రలతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఓటు వేయాలని కోరారు.

25వ వార్డులో..

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని పార్టీ సీనియర్ నాయకులు దినేష్‌గౌడ్ ప్రజలను కోరారు. ఆయన వార్డులో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గౌండ గౌస్, జనార్దన్, క్రిష్టారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రాజేష్, బాలు, లడ్డు, దుబాయ్ శ్రీను, వెంకటేష్, మల్లికార్జున, సుంకన్న, మిట్టా రవికుమార్, ధారా ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతులకు పల్లకీ సేవ



ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

బనగానపల్లె రూరల్: మండలంలోని యాగంటి ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతులకు సోమవారం ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో పల్లకీ సేవా ఘనంగా జరిగింది. ఉదయం ఉమామహేశ్వరస్వామికి అభిషేకం, అర్చన తదితర పూజలు జరిగాయి. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి పల్లకీలో కొలువుంచి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

బుగ్గనను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న రఘునాథ్ రెడ్డి

ప్యాపిలి: డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నేరేడుచెర్ల సర్పంచ్ అనిల్ కుమార్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు ప్రకాశ్ రెడ్డి, బోరెడ్డి రఘునాథ్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం నుంచి గ్రామాల్లో 'బుగ్గనను గెలిపిద్దాం – అభివృద్ధిని కొనసాగిద్దాం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ యూత్ విభాగం పట్టణ అధ్యక్షుడు రమణ, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా బట్టీలపై దాడులు

బేతంచెర్ల: మండలంలోని సంకలాపురం, గూటుపల్లె, బుగ్గానిపల్లె తండాల్లో నాటుసారా బట్టీలపై పోలీసులు సోమవారం సోదాలు నిర్వహించారు. సీఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపిన వివరాలు.. సంకలాపురం గ్రామంలో నల్లబోతుల వెంకటరాముడు నుంచి 50 లీటర్ల నాటుసారా, గూటుపల్లె గ్రామానికి చెందిన తవిసికొండ లక్ష్మిదేవి నుంచి 50 లీటర్లు, బుగ్గానిపల్లె తండా దేశావత్ నాయక్ నుంచి 50 లీటర్లు, ముద్దవరం గ్రామానికి చెందిన మద్దయ్య నుంచి 10 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ, ఎస్ఐ వెల్లడించారు. 150 లీటర్ల నాటుసారా, 10 క్వార్టర్ బాటిల్స్, 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సోదాల్లో పోలీస్ సిబ్బంది చంద్రశేఖరప్ప, తిరుపాల్ నాయక్, బాల హుస్సేన్, గురుబాబు, రాజు నాయక్, తిరుమలయ్య, శ్రీనివాసులు, సత్యమయ్య, రమేష్ పాల్గొన్నారు.

60 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్యాపిలి: మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో సోమవారం 60 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ప్యాపిలి పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన ఓబులేసు, మల్లికార్జున, సుధాకర్ నాటుసారా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సోదాలు నిర్వహించి 60 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సారా విక్రేతల అరెస్టు

బనగానపల్లె రూరల్: స్థానిక సెబ్ పోలీసు స్టేషన్ పరిధిలో నాటుసారా స్థావరాలపై పోలీసులు సోదాలు నిర్వహించారు. సెబ్ సీఐ జోగేంద్ర తెలిపిన వివరాలు.. కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేటకు చెందిన గాజులహుస్సేన్‌బాషా, బనగానపల్లె మండలం పాతపాడు గ్రామానికి చెందిన జి పెద్దదస్తగిరి, పిక్కలపల్లి గ్రామానికి చెందిన కాత్రావత్ మంగునాయక్ సారా విక్రేయిస్తుండగా అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 90 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు సీఐ తెలిపారు. సోదాల్లో సెబ్ ఎస్ఐలుపోతులయ్య, మోహన్‌కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

గొర్రెల దొంగలు అరెస్టు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ తిమ్మారెడ్డి

బనగానపల్లె రూరల్: నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామంలో ఈనెల 18న గొర్రెల చోరీ చేసిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను సీఐ తిమ్మారెడ్డి సోమవారం నందివర్గం ఎస్ఐ తిరుపాల్‌తో కలిసి విలేకరులకు వెల్లడించారు. అనంతపురం జిల్లా కంబదూరు మండలం తిప్పేపల్లి గ్రామానికి చెందిన ఎరికలి నారాయణస్వామి, ఎరికలి నరేంద్ర, దాసరి లోకేష్ ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతూ జల్సాలు చేసేవారు. ఈనెల 13న శిరివెళ్ల పోలీసు స్టేషన్ పరిధిలో 22 గొర్రెలను, 18న నందవరం గ్రామ సమీపంలో షెడ్డులో ఉంచిన ఈడిగ శేఖర్‌గౌడ్‌కు చెందిన 22 గొర్రెలను అపహరించారు. రామక్రిష్ణాపురం గ్రామ మైనింగ్ గనుల నుంచి బేతంచర్లకు ట్రాలీ ఆటోలో తరలిస్తుండగా పోలీసులు వలపన్ని పలుకూరు క్రాస్ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. 42 జీవాలు, 30 లీటర్ల నాటుసారాతో పాటు ఆటోను సీజ్ చేశారు. నిందితులపై అనంతరపురం జిల్లా వన్‌టౌన్, టూ టౌన్, త్రీటౌన్, ఫోర్త్ టౌన్‌తో పాటు కనగానపల్లె, ఓడి చెరువు, రాప్తాడు, బుక్కపట్నం పోలీసు స్టేషన్లలో దాదాపు 30 కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డు రామేశ్వర్ రెడ్డి కోడలు మాధవి క్యాన్సర్‌తో, అవుకు తెలుగుపేటకు చెందిన జెడ్పీటీసీ మాజీ రాజగోపాల్ గౌడ్ కుమారుడు గోవర్ధన్ గౌడ్ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పార్టీ మండలం కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళుర్పించారు.

కాశిరెడ్డినాయన ఆలయ వార్షికోత్సవం

డోన్ రూరల్: మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామంలో వెలసిన కాశిరెడ్డినాయన ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

మంత్రిని విమర్శించడం తగదు



మాట్లాడుతున్న నాయకులు

బేతంచెర్ల: పదవుల కోసం మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డిని విమర్శించడం తగదని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలీ, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ అన్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి ఇటీవల టీడీపీలో చేరుతూ నగర పంచాయతీ చైర్మన్ పదవి ఇస్తానని చెప్పి మంత్రి అన్యాయం చేశారని ఆరోపించడం సరికాదన్నారు. రాజకీయ సమీకరణలలో భాగంగా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. మద్దిలేటి నరసింహస్వామి ఆలయ చైర్మన్ పదవి ఇస్తామన్నా తీసుకోకుండా ఇప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్లగా పార్టీలో పనిచేస్తున్నా కొందరికి అవకాశాలు రాలేదని, అలాంటిది రెండేళ్లు కొనసాగి పదవులు ఆశించడం, ఇవ్వకపోతే విమర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజాసేవచేయాలంటే పదవులే ఉండక్కర్లేదన్నారు. సమావేశంలో నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, నాగరాజు, దస్తగిరి, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, నాయకులు తిరుమలేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగ వెంకటేశ్వర్లు, ఖాజా, నిరంజన్, సయ్యద్, రంగస్వామి, మద్దయ్య పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొలిమిగుండ్ల/బనగానపల్లె రూరల్: మోడల్ స్కూళ్లలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొలిమిగుండ్ల, బనగానపల్లె మోడల్స్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు సంజీవరెడ్డి, రామలక్ష్మి సోమవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి మే 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. పదో తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని ఆయన చెప్పారు.

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుల నియామకం

బనగానపల్లె: వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఆ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులను సోమవారం నియమించింది. యువజన విభాగం బనగానపల్లె మండలం అధ్యక్షుడిగా అత్తార్ అఖిల్‌హుస్సేన్, కోవెలకుంట్ల మండల అధ్యక్షుడిగా దొనికొండ నాగేశ్వరరెడ్డి, అవుకు మండల అధ్యక్షుడిగా కునుకుంట్ల హరి, సంజామల మండల అధ్యక్షుడిగా డి.నాగేశ్వరరెడ్డి, కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడిగా ప్రేమ కిశోర్‌రెడ్డిలను పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది.